తమ్ముడికి ఎంబిబియస్సుకి డొనేసను కట్టింది నాను అది మిల్లుకీ, సనిమా హాల్కి లైసెన్సులు తెచ్చిందినాను అది అప్ప మొగణ్ని సంపిం చేస్తే, కేసు కామాపు చేయించింది నాను

కన్నకొడుకుని సూసు కున్నట్లు సూసుకున్నాను ఏట్నాబం! ఎనక దెబ్బ కొట్టేసేదు అదు సైర్మైన వతానంటే నాను కాదంటూనా? ఆ కుర్చీలో నానే కూకుండ బెట్టేవోణ్ని కానా ఎదవ అది గవురవం నిలబెట్టుకోనేదు నన్ను నిల బెట్టు కోనీనేదు

ఇదద్దరు హాలీవుడ్ తారల మధ్య సంభాషణ – "నేను పెళ్ళి చేసుకోబోతున్నాను"

"ఎవరి భర్తని?"

* * *

కొత్తగా వెలువడిన ఒక పుస్తకంపై ఒక పత్రికలో సమీక్ష – "ఇది అంత తేలికగా తీసివేయదగిన పుస్తకంకాదు బలమంతా ఉపయోగించి గిరాటెయ్యాలి"

ఇపుడెంతేడిసి ఏట్నాబం? నేను మాటాణ్ను అసల్నాకు మాట్లంటే అసయ్యం నాకాకావలసింది పని నువ్వు తపస్సే సేస్తావో, తన్నతే తింటావో నాకు తెల్దు కాన్నా కేసు నిలబెట్టు అదికాడ మూడువేలూ పుచ్చుకున్నమాటిజం ప్రోనోట్రూ సినమాటుకూడా కాదన్ను అదిగేదో అవసరమొస్తే తిరిగిచ్చేసేను వడ్డీ ఆ దడగా నేదు నానివ్వానేదు మాకూ మాకూ వడ్డీ లెప్పుడూ లేవు

డబ్బిచ్చినప్పుడు నాను ప్రోనోటు కూడా అడగనేదు. అప్పుడాడే "నా పెళ్ళాం గుర్తొ కెళ్ళినాది. తాళాలు దానికాడుండిపోనాయి. అది రాగానే ప్రోనోటు అంపించేస్తానన్నాడు. కాని ఆడు పంపించా నేదు నానడగానేదు అప్పటి కాడికా దురుద్దేశం ఉందనికూడా అనుకోను నాను డబ్బిచ్చినప్పుడు ఆడూ, నేనూ, అది కుక్కా తప్ప మరెవరూ నేరు ఆ కుక్కకి మాటొస్తే ఆ డికం టె నిజం సాచ్చికం కోర్ట్లో జెప్తాది సూడు సుదపినన బాబూ! నాను డబ్బిచ్చేసినమాట నీకు తెల్సు, నాకు తెల్సు, ఊరందరికీ తెల్సు కాని కోరటువారికి తెల్దు

కాబట్టి ఏటి సేస్తావో సెయ్యి వందే కావాలో, వెయ్యే కావాలో నన్నడుగు, నానిస్తాను గాని ఆ ఎదవ తెచ్చిన ప్రోనోటు కేసు కొట్టించీ అది సెతగాపోతే ఆణ్ణి

